ప్రెసిడెంటు పదవి

(గత ఆదివారం సంచికతరువాయి)

"నీకు జ్ఞాపకక్కి [illegible] నువ్వా నువందా,అక లవుతుందా, స్కూలుకెళ్ళుకుపోతే పళ్ళు తోమ కోకపోతే ఎల్లా [illegible]" అన్నాడు

"స్నానం చేసి వెళ్ళుదు, మీ పిలేరు పెళ్ళాం నీళ్ళుపోస్తుంది తిడుతున్నే, ఒట్టలు కడుతుంది. కంపంలో పడ్డట్టుంది. నేను తినలేను అంతే" అన్నది

రాజశేఖరానికి పూర్తిగా అర్థమైంది. సుందరికి తెలివితేటలు ఏమాత్రం లేవని తెల్సుకున్నాడు.

మరో వెల గడిచిన మొదటి రోజులాటే ఉన్నది. రాజశేఖరం కోసిక మరొక కె. జి. తగ్గించటానికు రెండు కె. జీలు పెరిగింది. ఒక రోజు సాయంత్రం ప్రెసిడెంటు సావిత్రమ్మతో అన్నాడు.

"నువందకి నేను ప్రైవేటు చెప్పలేను, ప్రెసిడెంటుగారూ "

చిరాకుని, కోపాన్ని పంచదారలేని టీలా తాగేశాడు

"ఆ పంతి నేనా చూస్తూనే ఉన్నాను పంతులూ! మీరు పిల్లకు పిఠాలు బళ్ళోనూ చెప్పరు. ప్రైవేట్లోనూ చెప్పరు, తీరాలు మాత్రం కావాలి" తన పిల్లను గురించి స్కూలంటే ప్రెసిడెంటు హోదాలో మాట్లాడిం దావిడ

రాజశేఖరానికి వళ్ళు లగ బరాలాడింది. బడి పంతులుగా తన పితికేళ్ళు అనుభవంమీదా ఛదికనవాలు లాంటివాడు. పెద్ద దెబ్బ. ఉపాధ్యాయుడుగా ఉ. జీవితం ఎటువంటిదో ఆ జిల్లాలో చాలా మందికి తెల్సు. పిల్లలకు పిఠాలు ఎంత చేర్చగా చెప్పాలో అయిన వద్ద చదువుకున్న వాళ్ళందరికీ విదితమే. రాజశేఖరం మా స్టారు పిఠాలు పరిగ్గా చెప్పరని ఏ పిల్లలూ అనలేదు. ఈ వాడు సావిత్రమ్మ పనులను పహిరుకంగానే ఎదుర్కోవాలను కున్నాడు రాజశేఖరం. "ప్రెసిడెంట్ హోదాలో బడి పంతుళ్ళు మీద దెబ్బ తీసే మీ స్వభావానికి మీ సువంత రాజముద్రలాంటి శాశ్వత చిహ్నంగానే నిలిచిపోతుంది. కాని మీ ప్రెసిడెంట్ గిరితాత్కాలికం, మనందర విషయంలో మీ మానవికవేదన శాశ్వతం. కన్న తల్లిగా బాధ పడ వలసిందిపోయా ఆ మానవిక వేదన మీద మీ హోదాని కళ్ళీరు శాలువాలాక్కప్పారు. శలవు"అని వెళ్ళిపోయాడు.

నిర్విణ్ణురాలై చూస్తూ నిల్చుంది ప్రెసిడెంట్. సావిత్రమ్మ. కాని అధికారం ఆవిడలో లీలగా ప్రవేశించి నిదానాన్ని మెడ బట్టి కైటికి గెంటేసింది.

వెల రోజులు గడిచాయి. డి. ఇ. వో. ఆ వూరుక్యాంపు వచ్చారు. పంచాయితీప్రాంతి భవనంలో మకాంచేసిన డి. ఇ. వో. గారిపద మంచి రాజశేఖరానికి పిలుపు వచ్చింది.ఆయన కంగారు పడలేదు. తాను కంగారు పడి ప్రెసిడెంట్ సావిత్రమ్మ డి. ఇ. వో గారిని పిలిపించిందని వూహించాడు. సవిషయంగా మనుష్కరించి నిల్చున్నా డాయన.

"ఏం, పంతులూ బళ్ళో పాఠాలు పరిగా చెప్పకుండా బలవంతంగా ప్రైవేటుచెప్పూ డబ్బు పుచ్చుకుంటున్నావుట, నీమీద పిటిషన్ వచ్చింది. ఇందుకు నీ పంజాయితీ ఏమిటి? అధికారాన్ని పొడరులా ముఖంమీదా రాచుకుని మీ మాదిరిగా నాకు ఏమీరూ పాఠాలు చెప్పు పాఠాలు చెప్పాలా" బుజ్జగింపుగా అన్నాడు.

"పాలా ఇష్టం మాష్టారూ, పాఠాలు మీరే ఆయన దగ్గరే చదువుకుంటాను. నేను బాగా చెప్తారు, కాని నేను మొద్దువి. నాకు మీరు చెప్పినా పాఠాలు రవు, అంచ నా నాకు మీరే పాఠాలు చెప్పాలి" నమస్కారం చేసి కళ్ళల్లో నీళ్ళు నిండగా మాష్టారి చేతులు పుచ్చుకుంటి నుంచుంది.

బళ్ళు ఆగాయి, అందరూ బళ్ళు దిగి వచ్చారు ఒండి వాళ్ళిద్దరూ నువందను చూసి ఆశ్చర్యపోయారు.

"అధికార్లు ఏ బళ్ళో పాఠాలు చెప్పరుంటే ఆ బళ్ళోనే పాఠాలు చెప్పాలమ్మ నువ్వు ఇంట్లో వూరు బడిలోకేరారు. ఆ వూరి బళ్ళోనే పాఠాలు చెప్పాలి నువందా" అన్నాడు బుజ్జగింపుగా, "కాదు నువ్వుల్ని వూరిపించింది నా అమ్మలు, పిల్లలంతా చెప్పారు, మీరు వెళ్ళటం వాళ్ళకూ ఇష్టంలేదు".

నువంద ఇట్లా మాట్లాడుతుందని రాజశేఖరం అనుకోలేదు, ఈ మాటల్నీ నువంద తాంగా అంటున్నదా? సావిత్రమ్మ తన తత్వం తెల్సుకోవాలని కూతురుచేత ఇట్లా అనిపిస్తున్నదా? అనే అనుమానం అనిపిలా మనస్సుకా ఆవరించింది.

"తప్పు నువందా, మీ అమ్మగారి పీరు ఈ నింద వెయ్యకూడదు. నా బదిలీ విషయంలో సావిత్రమ్మగారు ఏమీ చెయ్యలేదు. ఇంటికి వెళ్ళమ్మా !అలవ్యవ్వటేలేదీనాయమ్మగారు నిన్ను కేకలేస్తారు" అన్నా డాయన. కళ్ళు తుడ్చుకుంటూ వెళ్ళింది నువంద.

బాయుకురాలయిన ఈ పిల్ల నువ్వులో ఈ ఊరి సత్యం ఏ ప్లా వాటుకు పోయిందో అయనకు అర్థంకాలేదు. ఎవరో కొంతమంది పిల్లలు అనుకుంటూంటారు పెద్ద మనిషి వెళ్ళి ప్రాయానికి వచ్చా డాయన.

ఆ మర్నాడు ఉదయం ఒక రెండెడ్లబండిలో సామానంతా వేసి మరోబండిలో భార్య పిల్లల్ని ఎక్కించి తను వెనక నడుస్తూ పోతున్నాడు వాహకాలంకనటంతోపాటు కాలువలూ, మురుక్కాలవా నిండి ఉన్నాయి. రోడ్డు చేరుకోవానికి బళ్ళు మళ్ళు తిరిగిపోవాలి. డొంకవెంట రెండుబళ్ళు పోయంటే తమ జీవిత నధనా లన్నీ పునర్భరణ చేసుకుంటూ వెమ్మదిగా నడుస్తున్నాడు. రాజశేఖరం.

"అండి మేష్టారూ !నిల్చిపోకండి ఉండండి మాష్టారూ ! అంటూ లొప్పుకొంటూడొంక వెంట పరుగెత్తుతూ వచ్చింది. నువంద. రాత్రినుంచీ ఏడుస్తున్నదేమో కళ్ళు ఎర్ర బడ్డాయి, ముఖం పీక్కుపోయింది. ఆ పిల్ల వాలకం చూసి తల్లడిల్లిపోయాడు రాజశేఖరం. తన పితికేళ్ళస్కూల్ మాష్టరు జీవితంలో నువంద లాటి విద్యార్థి అయనకు తారస పడలేదు. పైగా ప్రెసిడెంట్గా తమ్మాయి. ఎట్లాగయినా వచ్చ చెప్పి పంపివెయ్యకపోతే ఈ బళ్ళవెంట పడి నువంద వచ్చేస్తుందని, అమ్మాయి మనోభావాన్ని బట్టి అర్థం చేసుకున్నాడు రాజశేఖరం. ఇదే కనుక జరిగితే తనమీద వేరంమోపిబడి, వూహించరాని కొత్త రకం ఇబ్బందులను కూడా ఎదుర్కోవలసి వస్తుందని నిర్ధారణ చేసుకున్నా డాయన. "నువందా! నేనంటే నీకుఇష్టంకదూ ! నేనే మాష్టర్ బాగా ఎదువు చెప్తారు. నేను టీచర్లూ, ఒడిపిల్లలూ, వూళ్ళో పెద్దలూ కనిపించాం. ఎవరు పెద్దూలో ఏమిటో ఆయనకు అర్థం కలేదు. అందరూ ఏదా రంగా ఎస్తున్నారు. వాళ్ళ మాటలు కొన్ని విని పించాయి. అయిన గుండెలు అవిసిపోయాయి. అక్కడే తాటిచెట్టు ప్రక్కన నతిపిలబడ్డాడు.

అందరూ వెళ్ళాక శోకతప్త హృదయంతో నిదానం వెళ్ళుదికు రాగా చిన్న పిల్లవాడిలా బావురుమని ఏడుస్తూ నువందిశవం పూర్తు ఒడ్డ ఆగాతిపిడ్డకు వెళ్ళ రెండ్లు చేతుల్లోకి అమాంతిపిడ్డకు వెళ్ళ రెండ్లు చేతుల్లోకి అమాంట్టి లేపుకుని వుళ్ళీ అనవరతిమీద వదిలి దుఃఖాన్ని వినక్కు నెట్టి వెక్కుని ఆపుకుని "నువందా నీ చావుకు కారణం ఎవరూ, కాదమ్మా, మీ అమ్మ ప్రెసిడెంటి పదవి' అన్నాడు.

స్వీకారం

ఏదిపత్యం ఏదపత్యం—పి. ఆనందరామం ఎం. శేషాచలం అండ్సంపెనీ, రాష్ట్రపతి రోడ్డు, సికిందరాబాదు. పుటలు 176.వెల రు. 2–50.

ఉపనిషత్పరిచయము,అవసరాలరామారావు, బి. ఎ. బి. ఎల్. అర్యవిపోర్, రాజమహేంద్ర వరము— — 2.పుటలు 88.వెలరు.1–00

లలితాంగ కుమారుడు – జైన సాహిత్య ప్రచురణలు —ఆంధ్రప్రదేశ్ జైనసమాపవు, జైన దేవాలయము, గుంటూరువారివీధి, రాజమహేంద్రవరము— 1.

పుటలు 60. వెల రు. 0–50.

వైదిక ఈశ్వర స్వరూప నిరూపణము

[5 వ పేజి తరువాయి]

పులు ఉండరు. కావునే యొక యొడ నుపనిషత్సుందు,

'సతత్ సమశ్చాభ్యధి కశ్చ దృశ్యతే' యని వర్ణింపబడినది.

ఇట్లు ఇంతవరకు వ్రాసిన పంక్తు లనుబట్టి ఈశ్వరుడు సృష్టి, స్థితి, లయములకు కర్త, నిరాకారుడు, సర్వజ్ఞుడు, స్వాంతర్యామి, వ్యాపకుడు, అనాద్యంతుడు, అనుపముడు నని సిద్ధ మగుచున్నది.

వేదమున నీశ్వరుని గూర్చి యిట్టి స్వరూపమే వర్ణింపబడుట చూడనగును.

"సర్వగాగచ్ఛుక్ర మకాయ మవ్రణ మస్నావిరగ్ం శుద్ధమపాపవిద్ధం కవిర్మనీషి పరిభూః స్వయంభూర్ యథాతథ్యతో ఽర్థాన్ వ్యదధాచ్ఛాశ్వతీభ్యః సమాభ్యః" —యజు 40–8.

'ఈశ్వరుడంతట నుండును. సృష్టి, స్థితి లయముల నొనర్చ సామర్థ్యము కలవాడు అతనికి స్నాయు, సూక్ష్మ కారణ శరీరములలో వేదియు నుండదు. అతడు శుద్ధుడు — సదా నిర్మలుడు పాపము లతని కంటవు. — అళుభకర్మల నన్నిటి నతిక్రమించినవాడు. సర్వజ్ఞుడు— సర్వుల మనస్సులను వశమున నుంచుకొనగలడు. సరమతనివశమున నుండును. అతడు కారణ ఉన్నుడు కాడు. జీవులకు శుభా శుభకర్మమున ఫలముల నందజేయుట కనువుగా పదార్థములను రచించును.

ఇయ్యది యే వేదములందు వర్ణింపబడిన ఈశ్వరస్వరూపముగ సంక్షేపముగ నిట నిరూపింపబడినది. ఆస్తికు లిట్టి ఈశ్వరుని ఉపాసించుడయే తగును. అన్యదేవతాస్తుల నీశ్వరుని స్థానమున నుపాసించుట నైదికులకు సమంజసము కాదు.

వారంవారం ఆకాశవాణి

(ఏప్రిల్ 26 వ తేదీనుండి మే 2 వ తేదివరకు)

ఈ వారం కార్యక్రమాలు, దేవిస్వవాటిలో మొదటిది26వతేదీఆదివారంమధ్యాహ్నం విజయవాడ నుంచి ప్రసారమయిన నాటకం, "పునర్జన్మ." రచన కి.శే. శ్రీ బెల్లంకొండ రామదాసు. ఈ నాటకం యిదివరకొకసారి ప్రసారమయినదే. కొన్ని అవాంతర పరిస్థితులలో, తన శీలాన్ని రక్షించుకొనే నిమిత్తం ఒక పడుపు గృహాన్నించి పారిపోయి వస్తున్న ఒక అనాథకు ఆశ్రయమిస్తాడు, ఒక డాక్టరు. క్రమంగా వారి స్నేహం ప్రణయంగా మారి, ఆమె తన పాత జీవితం దృష్ట్యా తాను వివాహయోగ్యకాదని వారించినా వినక, అతడామెను వివాహం చేసుకుంటాడు. అయితే కొద్దిరోజుల తర్వాతే, వారి జీవితంలో ఒక పూర్వ పరిచిత వ్యక్తి ప్రవేశిస్తాడు. ఆమె నైతిక పతనానికి ఆరంభంలో అతడే కారకుడు. ఆ పూర్వ పరిచయాన్ని ఆధారంగా చేసుకుని, అతడామెను తిరిగి తనతో లేచిపమ్మని ఒత్తిడి చేస్తాడు. కాని ఆమె నిరాకరిస్తుంది. నిజం భర్తకు తెలియజేస్తుంది. ఎంత ఆదర్శయువకుడయినప్పటికీ, అతడు దాన్ని భరించలేక పోతాడు. ఒకవంక భార్యయందుండే అమితమయిన అనురాగం, ఒకవంక లోకం యొక్క అపప్రచారం అతని మనస్సును వికలం చేస్తాయి. ఇదే అదనుగా ఆ ఆగంతుకుడామెను బలవంతం చేయబోతాడు. ఆమె అతనిని కాల్చి చంపివేస్తుంది. మరణకాలంలో అతనిలో పరివర్తన ప్రవేశిస్తుంది. తన మరణానికి ఎవరూ కారణం కాదని, అది ఆత్మహత్య అని చెల్లడించి నిజాన్ని బట్టబయలు చనిపోతాడు. డాక్టరు తన భార్యను పూర్తిగా అర్థంచేసుకుని సుఖంగా కాపురం నిలబెట్టుకుంటాడు. ఇది కథ. నాటకం నిరవధికి బాగానే వుంది అయితే నిశితంగా విమర్శించి నట్టైతే కొన్ని లోపాలు లేకపోలేదు. ముఖ్యంగా, అంతకుముందు ఒక పాత్రను చేర్చి నాటకానికి ముగింపు సాధించినా, దాని సహజ పరిణామాలు తీసుకొని రాకుండా, అధమం సూచించనయినా సూచించకుండా ముగించడం న్యాయసూత్ర దృష్ట్యా ఒక లోపం. పాత్రధారులంతా తమతమ పాత్రలను బాగానే పోషించారు, నాటకం రక్తి కట్టింది.

ఈ నాటకం "పునర్జన్మ" అయితే, బుధవారం సాయంత్రము 7—45 నిమిషాలకు ప్రసారమయిన నాటిక "పరివర్తన." ఒకవిధంగా యిది కూడా ఒక "పునర్జన్మే." మదరాసు రేడియో కేంద్ర తెలుగు విభాగం వారు తయారుచేసిన నాటకం యిది. అయితే, ఈ నాటికలో చాలా అసహజత్వం గోచరించింది రచనలోనే. "పునర్జన్మ" కట్టినంత రక్తి కట్టలేదు. ఒక ఖతిదిపోలు దొంగ పరమక్రూరుడు. న్యాయస్థానాన్ని తప్పించుకుని తిరుగుతున్నాడు. ఒకనాడు ఒక కావుకన్యను చూస్తాడు; అమెతో సంభాషణలో ఆమె తనను పోసిన టకటి రేర్డు అమాయుక ప్రశ్నల మూలంగా చకితుడవుతాడు. ఆత్మవిమర్శన చేసుకుంటాడు. తన జీవితాన్ని మార్చుకుంటాడు. బౌద్ధ సన్యాసి అవుతాడు. అయి, రాజస్థానానికి వచ్చి తానెవరో చెప్పి శిక్షనర్హిస్తాడు. రాజతనికి మరణదండన విధిస్తాడు. కాని ఆ సమయంలో అతనిని ప్రేమించి అతనిలో పరివర్తన వచ్చిన ఆ కావుకన్య రాజాస్థానానికి వచ్చి, తన ప్రేమను వెల్లడించి ఆ అమ్మాయి తానుమధ్యస్థానవీ తన ప్రియుని క్షమించమని ప్రార్థిస్తుంది. రాజ ఇద్దరినీ క్షమించి మరణదండనను రద్దుచేసి బుద్ధరికి నివాళి నిల్చుయిస్తాడు. నాటకాంతంలో "సన్నాయి మేళం" వినాళ మాటకంగా, మొత్తానికి నాటికలో పనలేదు. రచనలో మాత్రం లేదు. భాషాసౌంకర్యం చాలా వుంది. కాస్త కన్య అంతలో స్వర్ణమయిన సాంఘిక భాషలో మాట్లాడుతుంది. అంతలో మరో గ్రామ్యభాషలో మాట్లాడుతుంది. మొత్తానికి చాలా సాధారణమయిన నాటిక.

పద్యపఠనను గురించి రెండు మాటల్లో. పద్యపఠన ఆంధ్రుల ప్రత్యేకత. అయితే, చదివిన పద్యభావానికీ, అందుకుపయోగించిన రాగభావానికీ సామరస్యం కుదిరినప్పుడే ఆ కార్యక్రమం రాణిస్తుంది. అంతేకాదు, రంగస్థలంపై అమిత ప్రఖ్యాతి వహించిన పటులను ఈ కార్యక్రమానికి ఉపయోగపరచడం ఒకవిధంగా మంచిదే. వారికి రాగయుక్తంగా పద్యం చదవడం అలవాటుంటుంది. అయితే హార్మోనియం హెూరులో రంగస్థలంపై పద్యం చదవడానికీ, రేడియోలో పద్యం చదవడానికీ చాలా వ్యత్యాసముంది. అక్కడ హార్మోనియం హెూరుతో కలిసి పాడాలి. ఇక్కడ లలితమయిన తంబురా శ్రుతితో పాటుంచి పద్యం చదవాలి. అక్కడ సభలో, చిరాంతంబుల్లో కూర్చున్న వారికి కూడా వినబడడంకోసం శ్రుతిని హెచ్చించి, గొంతెత్తి పాడాలి. ఇక్కడ ఆ బాధ లేదు. తక్కువ శ్రుతిలో శ్రుతితో గాత్రాన్ని మేళవించి లలితంగా పాడాలి. అయినప్పటికీ ఈ మధ్యన వింటూన్న పద్యపఠన కార్యక్రమాలలో అనుశ్రుతి గాత్రాలూ, భావానికి సంబంధంలేని రాగమిశ్రమాలూ, అసందర్భమయినవి రాగప్రస్తారాలూ, మొత్తానికి పద్యపఠనను అపరసభావాభాసంగా తయారుచేస్తున్నారు. ఈ పరిస్థితి మారాలి. నాటకాలకు శక్తినియిచ్చినట్లుగానే, ఈ కార్యక్రమాలకు పూర్తి శిక్షణ యివ్వాలి. రాగ నిర్ణయంలో మార్పులు రావాలి. శ్రుతిని నిర్ణయంలో కూడా సలహాలివ్వాలి. ఇవి రేడియోవారు చేపట్టినప్పుడే ఈ పద్యపఠన కార్యక్రమాలు రాణిస్తాయి.

ఇక ఒక ప్రసంగాన్ని గురించి 29వ తేదీ సాయంత్రం "గ్రామసీమ" కార్యక్రమంలో హైదరాబాద్ నుంచి ప్రసారమయిన ప్రసంగం ఒక అపురూప ఉదాహరణ. "తెలియో ప్రసంగం ఎలా వుండకూడదో"—అన్న విషయానికి. ప్రసంగం అంతా శబ్దాలంకారాలతో పుట్టి. ఒకే అక్షరాన్ని ఉపయోగించి, ఒకే రకమ మాటలను మాలగా గ్రుచ్చి, రాఘవరావుగారు ఏమి సాధించదలచారో అర్థంకాలేదు. శబ్దప్రయోగ కళలో తమ ప్రావీణ్యాన్ని చూపదలచి వుంటే, అదీ స్థలమూ కాదు, అదనూ కాదు. ఈ కార్యక్రమంలోని ప్రసంగాలు సులభగ్రాహ్యమయిన భాషలో మాటిగా విషయాన్ని బోధించేవిగా వుండాలి. ఇట్టి శ్రుతక శ్రవణ ప్రసంగ వ్యాసాన్ని రేడియోవారు ఎలా స్వీకరించారో అర్థంకాదు. ఈ కృతక భాషా ప్రయోగంతో ప్రసంగ లక్ష్యం కూడా మారచి! బాధ్యతాయుతులయిన రేడియో అధికారులు ఈ ప్రసంగాన్ని యిది వరకు వినివుండకపోతే యిప్పుడైనా ఒకసారి వినవలెనని నా కోరిక. —కొండ్య

తారాబలం-చంద్రబలం

10 — 5 — 1970 మొదలు 16 — 5 — 1970 వరకు

గ్రహస్థితి

గ్రహస్థితి : శని, వక్రి బుధ వారం మధ్య వరకు, రవి — మేషంలో, కుజ శుక్రులు—వారం మధ్యనుండి, రవి — వృషభంలో, కేతువు — సింహంలో, వక్రి గురువు — తులలో — రాహువు — కుంభంలో, చంద్రుడు — మిథున, కర్కాటక, సింహ, కన్య రాసులలో.

ఈ వారము, వేరుశనగ పప్పు, నూనె ధరలు కొంతం పెరుగుతవి.

మేషం

[అశ్విని, భరణి, కత్తిక 1 పా]

ఈవారము గురు, శుక్ర, రాహువులు, అనుకూలురు. ఈవారం, వ్యవహార విషయాల్లో విజయవంతంగా ఉంటుంది. గొప్ప స్థితిలో, ఉన్నవారు, అధికార్లు— మొదలయినవారు మీకు కావలసిన సహాయాలు చేస్తారు. లాభపెట్టిన దూరపు ప్రయాణాలు నెరవేరుతవి. వ్యాపారాల్లో మీ ఆలోచనల ప్రకారం కార్యనిర్వహణ చేసి, లాభం సంపాదించగల భాగ్యస్థానములు దొరకుతారు. స్థిర ఆస్తుల సంపాదన ప్రసక్తు లంటాయి. శుభకార్యాలు, సుఖంగా నెరవేరుతవి. ఉద్యోగంలో అధికార్ల మంచి బాగుంటుంది. బాధించగలదు. కుటుంబంలో సుఖ సౌఖ్య అనాంగ్యా లుంటవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. విద్యార్థులకు, మంచి కాలము.

వృషభం

[కృత్తిక 2, 3, 4పా., రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారము శుక్రుడు మాత్రం అనుకూలుడు. మీ వత్తి వ్యాపారాలో బరువు బాధ్యతలు, కొంతం పెరుగుతవి. ఇతరవిధాల ఖర్చులు ఎక్కువవుతవి. వ్యాపారాలు అభివృద్ధి చేయటానికి అవసరమైన డబ్బు సమకూర్చుకోవటానికి శ్రమ పడవలసి వుంటుంది. ఇలా శ్రమపడి సమకూర్చుకొన్న డబ్బును ఆలోచన లేకుండా, అనవసరమైన వ్యవహారాలను సృష్టించుకొని ఖర్చుపెడతారు. వ్యాపారాల్లో లాభస్థులతో వివాదాలు, ఎంతమాత్రం వసిరాదు. ఉద్యోగంలో శ్రమ, చికాకులు ఎక్కువగా ఉంటవి. ఆరోగ్యదుల పట్ల శ్రద్ధ చాలా అవసరం తగాదాలకు దూరంగా ఉంటం మంచిది మధ్యస్థుల తీర్పులకు వెళ్ళకండి అవసరమైనచోట ప్రయాణం చేయండి. స్పెక్యులేషన్ లాభించదు విద్యార్థులకు సామాన్యం.

మిథునం

[మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా]

ఈ వారము గురు, బుధ శుక్రులు, కేతువులు వారం మధ్యవరకు రవిన్నీ అనుకూలురు. మీరు ఈవారం చేసే ప్రయత్నాలన్నీ నిర్విఘ్నంగా నెరవేరుతవి. కుటుంబంలో శుభ పుణ్య కార్యాలు కలిసి వస్తాయి. బంధువులు మిత్రులతో సుఖంగా కాలక్షేపం చేస్తారు. చేయు వృత్తులలోనూ, బంధు మిత్రులలోనూ గౌరవం బాగా పెరుగుతుంది. ధనలాభం కూడా కనపడుతుంది. గొప్పవారితో పరిచయం స్నేహం మనుకూరుతవి. కవులకు, గాయకులకు, నటీనటకులకు, రాజకీయవాదులకు అనుకూలమైన సమయం. వారి వారి ఆశయాలకు తగిన అవకాశాలు, గౌరవ సన్మానాలు లభిస్తవి. మీ విద్యా ఉద్యోగాది విషయాల్లోకొంత అభివృద్ధి కనపడుపడుతుంది. ఆరోగ్యాదులు బాగానేఉంటవి. వ్యాపార ఉద్యోగులకు అదాయాలు మంచి వృద్ధిలో ఉంటవి ప్రయాణాదుల వలన లాభిస్తుంది. స్పెక్యులేషన్ లాభిస్తుంది విద్యార్థులకు బాగుంటుంది.

కర్కాటకం

[పునర్వసు 4 పా, పుష్య మి, ఆశ్లేష]

ఈ వారము బుధ, శుక్ర, చేతి, కుజులు అనుకూలురు. ఒక రూపాయి రవిలోకి వచ్చేటప్పటికి, పదిరూపాయాలు ఖర్చు అవితా తయారయి కూర్చుంటుంది కుటుంబంలో ప్రశాంతత తక్కువ. ఒక వైపు శుభకార్యాలు, లాభకరమైన ప్రయాణాలు, మరోకవైపున చిక్కులతో వున్న బంధుమిత్రుల బాధ్యతలు, వ్యవహార ఉపద్రవాలు—వీటన్నింటివల్ల అంతులేని డబ్బు ఖర్చు వుంటుంది. ఇదీ తంతు. వ్యాపారాల్లో డబ్బు కష్టం ఎక్కువ. లాభంమాత్రం కొంచెం. ఉద్యోగంలో ఆదాయం కొంచెం పెరుగుతుంది స్వజనులతో మంచిగావుంటూ పనితో శత్రుత్వాలు రావు. లాభిస్తుంది. కలహాలకు సమయపరుల తీర్పులకు దూరంగా ఉంటం మంచిది. కుటుంబంలో సుఖ సౌఖ్యాలు అవారోగ్యాలు వస్తూవుంటవి. రాజకీయ వ్యవహారాలలో చురుకుపడకండి. ఎలుగుబంటితో కలిసివెలసి ఉంటూ పోతే విరోధి లాభిస్తుంది. స్పెక్యులేషన్ లభించదు. విద్యార్థులకు సామాన్యం.

సింహం

[మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.]

ఈ వారం సుధ్య మంది రవి మాత్రం అనుకూలుడు. చేతికంది వచ్చిన లాభ ఫలితం దూరమవుతుంది. మీరు సాయంత్రం, ఖరుజ మార్గాలలో నడవటానికి చూస్తూంటే, కుయుక్తిపరులయిన వింధులు మీ ప్రయత్నాలను, లాభాలను భంగపరచటానికి ప్రయత్నాలు, పన్నాగాలు, పన్నుతూ ఉంటారు. భూములు మోసకారులు అనుకూల సంబంధాలలో తగాయిదాలు తలెత్తే మూడన లున్నాయి వారం మధ్యలో ఆకస్మాత్ ధనలాభం కలిగే సూచనలున్నాయి జాగ్రత్తగా ఉంటం మంచిది. వ్యాపార, రాల్లో లాభాలుకూడా అంతంతమాత్రంగా ఉంటాయి. భాగస్తులతో, వివాదాలు రాకుండా కలసిమెలసి సర్దుకు పోవాలి. రాజకీయా, జోలికి పోకండి. బా ఖర్చుదు మిగులుతుంది. స్పెక్యులేషన్ లాభిం దు.

వృశ్చికం

(విశాఖ 4 పా,అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారము బుధ, శనులు. వారం మధ్యవరకు రవిన్నీ అనుకూలమే అస్తులు, సంపాదనల గురించి, ఇళ్లు కట్టడాన్ని గురించి, ఎన్నో ఆలోచనలు చేస్తారు. ఏ ఒక్కటీ కలసిరాదు. శుభకార్య ప్రయత్నాలకై ఈ వారంలో ప్రయాణాలుచేస్తారు డబ్బు ఖర్చు బాగా చేస్తారు. అయితే, పరిణామ ప్రయోజనం కనపడదు. బంధు మిత్రులతో కలసి మెలసి వుండటం మంచిది తత్వాలు రాకుండ పరిస్థితులను బట్టి వ్యవహరించుకుంటూ పోండి. రాజకీయ పైకం చాల కష్టంమీద చేతికంది అవసరములు గడుస్తవి. చేసే ప్రయత్నాలలో కొంచెం విదానం కనబడుతుంది. ప్రమాదం ఎక్కువవుతుంది. రాజకీయ వ్యవహారాల జోలికి పోకండి. వ్యాపార, ఉద్యోగులకు అదాయాలు అంతంతమాత్రంగానే ఉంటవి. ఖర్చులు బాగా పెరుగుతవి. అనవసర వాగ్వివాదాలకు పోకండి. తగాయిదాలొస్తవి. స్పెక్యులేషన్ లాభించదు. విద్యార్థులకు, సామాన్యం.

ధనుస్సు

(మూల, పూర్వాషాడ, ఉత్తరాషాడ 1 పా)

ఈ వారము గురు, కుజ, రాహువులు, వారం మధ్యనుండి రవిన్నీ అనుకూలము. ఎన్ని అవాంతరాలొచ్చినా, మీ కార్యక్రమాలు ఏమీ ఆగవు. పలుకుబడికి ఏమీ లోటం రాదు. వ్యయాధిక్యత ఉన్నా, సమయానికి దైవబలంవల్ల, ఆర్థికబలం చేకూరుతుంటుంది. మంచి ధైర్య సాహసాలుంటాయి. ప్రతిపనికి ముందంజ వస్తారు. విజయం సాధిస్తారు. కుటుంబ సౌఖ్యం బాగానే ఉంటుంది. శుభకార్యాలలో పాల్గొంటారు. విందు, వినోదాలు లభ్య మవుతాయి. వృత్తి ఉద్యోగాల్లో గౌరవం, ఘనత, ఆదాయం బాగానే ఉంటుంది. ఇంటి సమస్యలు చాల వరకు పరిష్కరించ గలరు సాంఘిక, రాజకీయ కార్యక్రమాల్లో కృషి ప్రారంభిస్తారు. వ్యాపారస్తులు, నూతన పెట్టుబడులు ప్రారంభిస్తారు. లాభిస్తుంది. విద్యార్థులకు మంచికాలము.

మకరం

(ఉత్తరాషాడ 2,3,4పా,శ్రవణంధనిష్ఠ 1,2పా)

ఈ వారము బుధ, శుక్రులు మాత్రం అనుకూలము వారంతంలో మీ ఆరోగ్యం కొంత భంగం కలగవచ్చును. అయితే కార్యక్రమాలు లేవు ఆగవు. కుటుంబ సౌఖ్యం, వస్త్రులలో ఆదాయం కూడా వక వగదిగా ఉంటుంది. వారంమధ్య నుండి అన్ని విషయాలు దారికి వస్తాయి అంత వరకు ఆర్థిక ఇబ్బందులు బాగా పెరగడం, ఖర్చులు బాగా అవటం, కొంత మధ్య మధ్య అశాంతి చికాకు కలిగిస్తుంది. వాద వివాదాలతో మాత్రం కాలం గడపవద్దు. ఇతరులకు పోహిలు ఉండద్దు. ప్రమాదాలొస్తవి. కళా సాహిత్య రంగాలో గౌరవం ఘనత ఉంటుంది. వారాంతంలో సాహస కార్యాలు నిర్వహిస్తారు. వృత్తి ఉద్యోగాల్లో పనిలేన్నా ప్రత్యక్షమైన శ్రమంది పిడిరాదు. రాజకీయాలు అనుకూలంగా ఉండవు. ప్రేక్షకుని వలె చూస్తూ వీక్షిస్తూ ఉండండి. స్పెక్యులేషన్ లాభించదు. విద్యార్థులకు సామాన్యంగా ఉంటుంది.

కుంభం

(ధనిష్ఠ 3,4 పా, శతభిషం,పూ.భా1,2,3పా)

ఈ వారము గురు, శుక్ర, శనులు, వారం మధ్యవరకు రవిన్నీ అనుకూలురు. ఎన్ని చిక్కులు, ఆటంకాలు వస్తున్నా, మీ ప్రయత్నాలు, కార్యక్రమాలు ఆగవు. సంఘంలో పలుకుబడి బాగా పెరుగుతుంది. వ్యయాధిక్యత ఉన్నా సమయానికి దైవబలంవల్ల, ఆర్థికబలం చేకూరుతుంది. సాంఘిక రాజకీయాల్లో ప్రవేశిస్తారు. జయాలు పొందగల అవకాశా లున్నా ఆదరుకునే బంధు మిత్రులు దగ్గరకు చేరి, కోరిన సహాయాలు చేస్తారు. గౌరవ మర్యాదలకులోపం ఏమీ ఉండదు కుటుంబ సౌఖ్యం బాగానే ఉంటుంది. వృత్తి ఉద్యోగాల్లో గౌరవర, ఘనత, ఆదాయం కూడా బాగానే ఉంటుంది. వ్యాపారస్తుల ఆదాయాలు, మంచి వృద్ధిలో ఉంటవి. ఇంటి సమస్యలు చాల భాగం పరిష్కరించుకొనగలుగుతారు. లాభ ప్రయాణాలు కూడా చేస్తారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. విద్యార్థులకు బాగుంటుంది.

మీనం

(పూ. భా. 4 పా, ఉ. భా., రేవతి)

ఈ వారము బుధ, శుక్ర, కేతువులు అనుకూలురు. దైవబలం, మిత్రబలం వల్ల రక్షింపబడుతూ ఉంటారు. కొన్ని ఆటంకాలు వచ్చినా, ప్రయత్నాలల్లో తుది విజయం లభిస్తుంది. శ్రమపడక తప్పదు. స్త్రీ మూలకంగా కర్చులు బాగా పెరుగుతవి. శుభకార్యాలు, నెరవేరుతవి. మధ్య మధ్య కుటుంబ ఆరోగ్యాదుల పట్ల శ్రద్ధ అవసరం. నిర్లక్ష్యం నెంతమాత్రం పనికిరాదు. వ్యాపార, ఉద్యోగాల్లో ఉండే వారికి ఆదాయాలు సామాన్యంగానే ఉంటవి రాజకీయాల్లోకి దూరకండి. ఎలుగుబెట్టులు తగులుతవి. ఇతరులకు కోరిన సహాయాలు చేసినా, నిందల పాలు కావటం తప్పించుకోవటం మంచిది. ఉద్యోగులు, అధికార్లమధ్యనిసంపాదించుకోవటం ముఖ్యం విందు, వినోదాలతో కుటుంబం సుఖంగా కాలక్షేపం చేస్తుంది ప్రయాణాలు తగ్గించుకోండి స్పెక్యులేషన్ లాభించదు. విద్యార్థులకు సామాన్యం.

—దాసుంరాజు

గోపాలకృష్ణమూర్తి

అద్భుతమైన రుచి
ఒక లక్షణమైతే
బలవర్ధకమైన పోషకత్వం మరో క
శ్రేష్టమైన లక్షణం
ఒహో! కరకరలాడిస్తూ తినటం పోషణ పొందటం